RNI NO: TELTEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం AKSHARA VEDAM TELUGU DAILY

విలేకరులు కావలెను

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును

చీఫ్ ఎడిటర్ -పందిళ్ల రవీందర్ (9030653934)

ఎడిటర్ -పొన్నం ప్రసాద్ గౌడ్ 9666992524

Published at Karimnagar circulated in : Telangana | సంపుటి : 04 | సంచిక : 39 | ఎడిటర్ :పొన్నం ప్రసాద్ గౌడ్ | శుక్రవారం 09-01-2026 | పేజీలు -8 | వెల: రూ. 05.00



## జనగణనకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

- కేంద్ర హోంశాఖ నోటిఫికేషన్ విడుదల
- ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 30వరకు గణన పక్రియ

న్యూఢిల్లీ

దేశవ్యాప్తంగా జనగణనకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. జనగణన తొలి దశగా ఇళ్ల గణన పక్రియను చేపట్టనున్నారు. ఈ మేరకు కేంద్ర హోం శాఖ గురువారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమై.. సెప్టెంబర్ 30వ తేదీతో ఈ పక్రియ ముగియనుంది. దేశంలోని ప్రతి రాష్ట్రం, కేంద్రపాలిత ప్రాంతంలో కనీసం 30 రోజులపాటు ఈ పక్రియను నిర్వహించనుంది. హౌస్ లిస్టింగ్‌లో భాగంగా అన్ని రకాల ఇళ్లు, నివాసాలు, భవనాలు, నిర్మాణాల వివరాలను సేకరించనున్నారు. దేశంలో ప్రతి పదేళ్లకు ఒకసారి జనగణన నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. 2021లో ఈ జనగణన పక్రియను నిర్వహించాల్సి ఉంది. కానీ కొవిడ్ కారణంగా.. ఈ పక్రియను వాయిదా వేశారు. తాజాగా ఈ జనన గణన పక్రియను నిర్వహించాలని కేంద్రం నిర్ణయించింది.

-మిగతా 2 లో

# ఉపాధి పథకం రద్దు దుర్మార్గ చర్య

## పేదల పొట్టకొట్టే యత్నం చేసిన మోడీ

ఈ పథకంతో ఎన్నో విప్లవాత్మక మార్పులు వచ్చాయి

అధికారం ఉందని మోడీ ఇష్టారీతి నిర్ణయాలు

- బీజేపీ ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రపన్నుతోంది
- పథకం పేరు మార్పు వెనుక ప్రధాని మోదీ కుట్ర
- ఓట్లను తొలగించేందుకు ఎస్ఐఆర్ తీసుకొచ్చారు
- పంచాయితీ ఎన్నికల మాదిరే మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం
- కార్యకర్తలకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు



హైదరాబాద్ జనవరి 08 అక్షర వేదం

పేదలపై కక్షతో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్నే మారుస్తారా అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. నిబంధనల మార్పు ముసుగులో పథకాన్ని శాశ్వతంగా సమాధి చేయడానికి కుట్ర చేస్తున్నారన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన పీసీసీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. అధికారం ఉందని మోదీ ప్రభుత్వం ఇష్టారీతిన వ్యవహరిస్తామంటే అంగీకరించం అని అన్నారు. మెజారిటీ ఉందని చట్టసభలను వినియోగించి పేదలను అణచివేస్తామంటే కుదరదు.

-మిగతా 2 లో



## మహిళా మంత్రులకు కేసీఆర్ ఆత్మీయ స్వాగతం

- చీరసారెతో దంపతుల సత్కారం
- యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న కేసీఆర్
- మేడారం ఆహ్వాన పత్రికి అందచేసిన మంత్రులు

గజ్వేల్ జనవరి 08 అక్షర వేదం

ఎర్రవెల్లిలోని తన నివాసానికి వచ్చిన మహిళా మంత్రులను భారత రాష్ట్రసమితి అధినేత కేసీఆర్ ఆత్మీయంగా పలకరించారు. అతిథి మర్యాదలతో పసుపు, కుంకుమ, చీర, తాంబూలాలతో సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర మంత్రులు సీతక్క, కొండా సురేఖ గురువారం కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి.. మేడారం జాతర ఆహ్వాన పత్రికను అందజేశారు. మేడారం ప్రసాదం అందజేసి.. మరి కొద్ది రోజుల్లో ప్రారంభం కానున్న జాతరను సందర్శించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా.. తన ఇంటికి వచ్చిన ఆడబిడ్డలను ఆత్మీయంగా పలకరించి.. సాదరంగా ఆహ్వానించిన కేసీఆర్ దంపతులు సాంప్రదాయ పద్ధతిలో సత్కరించారు. కేసీఆర్ దంపతులు ఇచ్చిన తేనీటి విందు స్వీకరించిన మంత్రులు..

-మిగతా 2 లో



## భారత్‌పై పేలనున్న మరో బాంబ్

- ఏకంగా 500 శాతం సుంకాల వింధింపునకు రెడీ
- ఈ మేరకు కీలక బిల్లుకు ట్రంప్ గ్రీన్ సిగ్నల్

వాషింగ్టన్,

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై మరో బాంబు వేసేందుకు రెడీ అవుతున్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందనే కారణంతో భారత్‌పై ఏకంగా 500 శాతం సుంకాలు విధించేందుకు సుముఖత వ్యక్తం చేశారు. ఈ మేరకు కీలక బిల్లుకు ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ విషయంపై రిపబ్లికన్ సెనెటర్ లిన్స్ గ్రాహం ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. ట్రంప్‌తో జరిగిన భేటీలో పలు కీలక విషయాల గురించి చర్చలు జరిపినట్టు తెలిపారు. రష్యాపై ఆంక్షలు విధించే బిల్లుకు అధ్యక్షుడు ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని, ఈ బిల్లుపై వచ్చే వారం ఓటింగ్ జరగనుందని వెల్లడించారు. ఉక్రెయిన్‌లో పుతిన్ చేస్తున్న దారుణాలకు రష్యా నుంచి చమురు కొనడం ద్వారా భారత్, చైనా, బ్రెజిల్ దేశాలు పరోక్షంగా మద్దతు ఇస్తున్నాయని గ్రాహం ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజా బిల్లు ప్రకారం ఆయా దేశాలపై 500 శాతం సుంకాలు విధించే అధికారం అమెరికాకు

-మిగతా 2 లో

## భారత్‌తో యుద్ధం తర్వాత.. మా జెట్స్ హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి

- మా యుద్ధ విమానాలకు పెరిగిన గిరాకీ
- ఇక మాకు ఐఎంఎఫ్ రుణం కూడా అక్కర్లేదు
- పాక్ రక్షణమంత్రి ఖవాజా ప్రగల్భాలు



ఇస్లామాబాద్,జనవరి 08 అక్షర వేదం

ఆపరేషన్ సిందూర్‌తో చావుదెబ్బతిన్నా..పాక్ మాత్రం మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూనే ఉంది. ప్రగల్భాలతో ప్రపంచాన్ని బురిడీ కొట్టించాలని చూస్తోంది. తాజాగా పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మీడియాతో మాట్లాడుతూ.. భారత్‌తో యుద్ధం తర్వాత తమ యుద్ధ విమానాలకు ఎక్కడలేని గిరాకీ వచ్చిందని, అవి హాట్‌కేకుల్లా అమ్ముడవుతున్నాయన్నారు.

-మిగతా 2 లో

# మున్సిపల్ ఎన్నికలతో కాంగ్రెస్ సన్నద్ధం

- మరోమారు ప్రజల్లోకి వెళ్లేలా ప్రణాళికలు
- ఉమ్మడి జిల్లాల్లో భారీ బహిరంగ సభలకు ప్లాన్
- ఫిబ్రవరి 3 నుంచి 9 వరకు సభల నిర్వహణ
- సభల నిర్వహణ బాధ్యత మంత్రి పొంగులేటికి అప్పగింత



హైదరాబాద్,జనవరి 08 అక్షర వేదం

రాష్ట్రవ్యాప్తంగా మూడు దశల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. మరికొన్ని రోజుల్లో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో సైతం ప్రభంజనం సృష్టించాలని కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అలాగే ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టే లక్ష్యంతో అధికార కాంగ్రెస్ పార్టీ సంచలన నిర్ణయం తీసుకుంది. తెలంగాణలోని తొమ్మిది ఉమ్మడి జిల్లాల్లో భారీ బహిరంగ సభలు నిర్వహించనుంది. ఫిబ్రవరి 3 నుంచి 9వ తేదీ వరకు ఈ బహిరంగ సభలు నిర్వహించాలని తేదీలను ఖరారు చేసింది. ఈ బహిరంగ సభల సమన్వయ బాధ్యతను రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అప్పగించింది. కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశంలో మున్సిపల్ ఎన్నికలపైనా చర్చించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు తమ పరిధిలో గెలపు బాధ్యతలు తీసుకునేలా దిశానిర్దేశం చేశారు. వీటిని పర్యవేక్షించే బాధ్యతను రాష్ట్ర పార్టీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్,

-మిగతా 2 లో

# కృష్ణా జలాలపై పదేపదే రాజకీయాలు

## పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని తోడితే కేసీఆర్ ఏం చేశారు

- కేసీఆర్ 229 టీఎంసిలు చాలని సంతకం పెట్టలేదా?
- జగన్‌తో కలసి ఏం మాట్లాడారో బయటపెట్టాలి
- ఆనాడు మేం నిలదీస్తే విమర్శలు చేశారు
- మీడియా సమావేశంలో బండి సంజయ్ ఘాటు వ్యాఖ్యలు


బేసిన్లు లేవు..భేషజాలు లేవన్నదే కేసీఆర్



కరీంనగర్ జనవరి 08 అక్షర వేదం

కృష్ణా జలాల అంశంలో ప్రజలను కేసీఆర్ పదేపదే మోసం చేశారని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 571 టీఎంసీలు రావాల్సి ఉంటే.. 299 టీఎంసీలకే ఆయన ఎందుకు అంగీకారం తెలిపారని ప్రశ్నించారు. కరీంనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సంజయ్ మాట్లాడారు. పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని తరలించినప్పుడు ఎవరూ స్పందించ లేదన్నారు. వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు నదీ జలాల అంశాన్ని తెరపైకి తెచ్చాయని మండిపడ్డారు.. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను పూర్తిగా వాడుకోలేదు. అవసరం ఉన్నప్పటికీ వినియోగించుకోలేదు. అప్పటికే నిర్మాణంలో ఉన్నవాటికి అభ్యంతరం

-మిగతా 2 లో



## అమెరికా పడవలను ముంచేస్తాం.. జాగ్రత్త!

అగ్ర రాజ్యానికి రష్యా ఘాటు హెచ్చరిక

మాస్కో

రష్యా జెండాతో ఉన్న వెనెజువెలా చమురు ట్యాంకర్‌ను అమెరికా సీజ్ చేయడంతో అమెరికా, రష్యా మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. ఈ క్రమంలో రష్యన్ నేత అలెక్సీ ఝురవ్లెవ్ గురువారం అమెరికాను గట్టిగా హెచ్చరించారు. సముద్రాలపై చట్ట వ్యతిరేక కార్యకలాపాలను అమెరికా కొనసాగిస్తే, ఆ దేశాన్ని సైనికపరంగా ఎదుర్కొనవలసి ఉంటుందని చెప్పారు. తనను దండించేవారు లేరనే

-మిగతా 2 లో

# రెండు లక్షల ఉద్యోగాల హామీ ఏమయ్యింది

- రేవంత్ రెడ్డి సర్కారు ప్రజలను మోసం చేసింది
- రెండు లక్షల ఉద్యోగాలు ఎక్కడి పోయినయి
- జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి ఇయ్యకుండా నిరుద్యోగులను మోసం
- మరోమారు రేంవత్‌పై కేటీఆర్ ధ్వజం



హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వంపై, సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణ భవన్‌లో శేరిలింగపల్లి నియోకవర్గానికి చెందిన పలువురు నాయకులు వివిధ పార్టీల నుంచి వచ్చి బీఆర్ఎస్‌లో చేరారు. కేటీఆర్ వారికి స్వయంగా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి సర్కారు ప్రజలను మోసం చేసిందని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఒక్క హామీని కూడా ఈ రేవంత్ సర్కారు నెరవేర్చలేదని కేటీఆర్ విమర్శించారు. తాము అధికారంలోకి రాగానే ఏడాదిలోగా రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కానీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా ఉద్యోగాల ఊసే ఎత్తడం లేదని మండిపడ్డారు. రెండు లక్షల ఉద్యోగాలు ఎక్కడి

-మిగతా 2 లో

# జనగణనకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

మొదటి తరువాయి

అయితే ఈ పక్రియను రెండు దశల్లో నిర్వహించేందుకు కేంద్రం ఏర్పాట్లు చేస్తోంది. తొలి దశలో ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 30వ తేదీ వరకు జరగనుంది. ఇక రెండో దశలో జనాభా లెక్కల సేకరణ వచ్చే ఏడాది అంటే.. 2027 ఫిబ్రవరి నుంచి మార్చి 1వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ జనాభా లెక్కలు పూర్తిగా డిజిటల్ రూపంలో చేయనుంది. ఈ జనగణనతోపాటే కులగణనను సైతం చేపట్టాలని ఇప్పటికే కేంద్రం నిర్ణయించింది. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్రంలో కులగణన పక్రియను చేపట్టి.. పూర్తి చేసింది. దీనిని ఆధారంగా చేసుకుని.. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కులగణన చేపడుతుందంటూ మోదీ ప్రభుత్వంపై ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ విమర్శలు సంధిస్తున్న సంగతి తెలిసిందే.

# భారత్‌పై పేలనున్న మరో బాంబ్

మొదటి తరువాయి

ఉంటుందని గ్రాహం తెలిపారు బిల్లు ఆమోదం పొందితే రష్యా నుంచి ఇతర దేశాలు చమురు కొనడం తగ్గుతుందని లిన్స్ గ్రాహం ఆశాభావం వ్యక్తం చేశారు. రష్యా నుంచి చమురు కొంటున్న దేశాల్లో ప్రస్తుతం చైనా మొదటి స్థానంలోనూ, భారత్ రెండో స్థానంలోనూ ఉన్నాయి. రష్యా నుంచి చమురు కొనడాన్ని ఆపించడానికి ట్రంప్ ఎన్నో ప్రయత్నాలు చేశారు. అందులో భాగంగానే భారత ఉత్పత్తులపై 50 శాతం సంకాలు విధించారు. అయినా భారత్ మాత్రం రష్యా నుంచి చవకగా వస్తున్న చమురును కొనుగోలు చేస్తూనే ఉంది. అందుకే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రష్యాపై బెదిరింపులకు దిగారు. రష్యా వాణిజ్య భాగస్వామ్య దేశాలపై టారిఫ్‌లను విధించేందుకు సిద్ధమయ్యారు. ద్వైపాక్షిక రష్యా ఆంక్షల బిల్లుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు రిపబ్లికన్ సెనెటర్ లిండ్సే గ్రాహం పేర్కొన్నారు. రష్యా చమురు కొనుగోలు చేసినందుకు వాణిజ్య భాగస్వాములైన భారత్, చైనా, బ్రెజిల్‌లపై జరిమానా విధించేందుకు ఈ బిల్లును వినియోగించనున్నారు. గ్రాహం-బ్లూమెంటల్ బిల్లు ఆమోదం పొందితే, రష్యా చమురు లేదా యురేనియంను కొనుగోలు చేస్తున్న దేశాలపై 500శాతం వరకు సుంకాలు విధించడానికి అధ్యక్షుడికి అనుమతి లభిస్తుంది. బుధవారం వైట్‌హౌస్‌లో అధ్యక్షుడు ట్రంప్‌తో సమావేశమయ్యానని గ్రాహం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ నెలల తరబడి చర్చిస్తున్న బిల్లుకు తన మద్దతు తెలిపారని అన్నారు. వైట్‌హౌస్ సీనియర్ అధికారి ఒకరు మీడియాతో మాట్లాడుతూ.. ఈ అంశాన్ని ధృవీకరించారు. వచ్చే వారం ప్రారంభంలో ఓటింగ్ జరగవచ్చని గ్రాహం అన్నారు. ఈ బిల్లుని హౌస్ ఆమోదిస్తే, ప్రస్తుతం పరిశీలిస్తున్న స్కేల్-బ్యాక్డ్ ప్రభుత్వ నిధుల ప్యాకేజీని వచ్చే వారం సెనెట్ చేపట్టనుంది.అంటే రష్యాపై ఆర్థికంగా ఒత్తిడి విధించేందుకు రూపొందించింది. గతంలో ఈ బిల్లులో కొన్ని సవరణలు చేపట్టాలని వైట్‌హౌస్ సూచించింది.

# మహిళా మంత్రులకు కేసీఆర్ ఆత్మీయ స్వాగతం

మొదటి తరువాయి

యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తొలుత, ఎర్రవెల్లి నివాసానికి చేరుకున్న మహిళా మంత్రులకు మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ ఆహ్వానం పలికారు. తన ఇంటికి వచ్చిన రాష్ట్ర మహిళా మంత్రులను 'బాగున్నరా అమ్మ' అంటూ ఆత్మీయంగా పలకరించారు. వారికి సాదర స్వాగతం పలికారు. కేసీఆర్, ఆయన సతీమణి శోభమ్మ వారికి అతిథి మర్యాదలు చేశారు. సంప్రదాయం ప్రకారం పసుపు కుంకుమలు, చీర, తాంబూలాలతో ఆ ఆడబిడ్డలను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి ఆహ్వాన పత్రికను అందజేశారు. అదేవిధంగా మేడారం ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ దంపతులు అందించిన తేనీటి విందును మహిళా మంత్రులు స్వీకరించారు. కాసేపు పరస్పర యోగక్షేమాల గురించి వారు మాట్లాడుకున్నారు. ఇష్టాగోష్టి అనంతరం మహిళా మంత్రులు తిరుగు ప్రయాణం అయ్యారు. అంతకుముందు మహిళా మంత్రులు ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసం దగ్గర వాహనాలు దిగగానే మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ వారికి పుష్పగుచ్ఛాలు అందించి సాదరంగా ఆహ్వానించారు.

# భారత్‌తో యుద్ధం తర్వాత.. మా జెట్స్ హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి

మొదటి తరువాయి

ఇకపై తమ ఆర్థిక కష్టాలు తీర్చేందుకు ఐఎంఎఫ్ రుణం కూడా అవసరం ఉండకపోవచ్చని పగటి కలలు కంటున్నారు. గతేడాది మే నెలలో భారత్‌తో నాలుగు రోజుల పాటు జరిగిన యుద్ధం తర్వాతపాకిస్థాన్‌కు రక్షణ ఆర్డర్లు పెరిగాయి. అవి ఏ స్థాయిలో అంటే.. ఆరు నెలల తర్వాత మాకు అంతర్జాతీయ ద్రవ్యనిధి నుంచి రుణాల అవసరం ఉండకపోవచ్చని, పాక్ మిలిటరీ సామర్థ్యాలు ప్రపంచం దృష్టిలో పడ్డాయని ఖవాజా వ్యాఖ్యలు చేశారు. ఖవాజా మాటలకు, పాక్ ప్రభుత్వ చర్యలకు ఏమాత్రం పొంతన లేదు. కుప్పకూలిన ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టేందుకు ఐఎంఎఫ్ నుంచి కొన్నేళ్లుగా పాకిస్థాన్ నిధులు అర్థిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ నిధులు పొందేందుకు గాను ఐఎంఎఫ్ సూచించిన సంస్కరణల్లో భాగంగా పాక్‌కు చెందిన అంతర్జాతీయ విమానయాన సంస్థను అమ్మేందుకు అక్కడి ప్రభుత్వం సిద్ధమైంది. ఇక, 2026-2027 బ్జడెట్‌లో కొన్ని సడలింపులు, సబ్సిడీలు ఇవ్వాలని షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. అందుకోసం రుణషరతులపై మినహాయింపులు ఇవ్వాలని ఐఎంఎఫ్‌ను కోరుతోందని స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. ఖవాజా చెప్పినట్టుగా పాకిస్థాన్ యుద్ధవిమానాలు జేఎఫ్-17, జే-10కు దొరికిన బయ్యర్లు అజర్‌బైజాన్, లిబియాలు మాత్రమే. బంగ్లాదేశ్ ఇంకా చర్చలు జరుపుతోంది. అయితే, జేఎఫ్-17కు రష్యా, చైనా, ఇటలీ, తుర్కియే, యూకేకు చెందిన పరికరాలను దాయాది అమర్చుతోంది. ఇంజిన్ రష్యాది కాగా.. దాని డిజైనర్, తయారీదారు చైనా. అందులో పాక్ తయారీ పరికరాలు పరిమితంగానే వాడుతున్నారు. దాంతో వాటి అమ్మకాల నుంచి వచ్చే ఆదాయంలో తమ వాటాను ఇతర దేశాలు తీసుకోగా.. షరీఫ్ ప్రభుత్వానికి వచ్చేది అంతంతమాత్రంగానే ఉంటుందని పాక్ రాజకీయ విశ్లేషకులు వెల్లడించారు. ఒకవేళ జేఎఫ్-17ను 15 మిలియన్ డాలర్లు, జే-10ను 40 మిలియన్ డాలర్లకు విక్రయించినా.. 2026 ప్రారంభం వరకు ఉన్న 300 బిలియన్ డాలర్ల అప్పులకుప్పను తొలగించుకోగలదా..? అని ప్రశ్నిస్తున్నారు.

# ఉపాధి పథకం రద్దు దుర్మార్గ చర్య

మొదటి తరువాయి



ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రను అడ్డుకోవాల్సిన సమయమిదని అన్నారు. ఈ పథకంతో ఎన్నో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. 2024 ఎన్నికల్లో 400 సీట్లు ఇవ్వాలని భాజపా నేతలు ప్రచారం చేశారు. అన్ని సీట్లు వచ్చి ఉంటే రాజ్యాంగాన్నే మార్చేసేవారు. తద్వారా పేదల హక్కులను కాలరాయాలని చూశారు. కార్పొరేట్లకు దేశాన్ని అప్పగించే ప్రయత్నం చేశారు. ప్రజలను కాంగ్రెస్ అప్రమత్తం చేయడంతో భాజపా 240 సీట్ల వద్ద ఆగిపోయింది. దీంతో రాజ్యాంగాన్ని మార్చాలనే ఆలోచన వాయిదా పడింది. ఓట్లను తొలగించేందుకు ఎస్ఐఆర్ తీసుకొచ్చారు. దీని వెనుక పెద్ద కుట్ర ఉందని రేవంత్‌రెడ్డి అన్నారు. ఉపాధి హామీ పథకం వల్ల వెట్టిచాకిరి ఆగిపోయిందని, గ్రామాల నుంచి వలసలు తగ్గాయన్నారు. అలాగే పనికితగ్గ వేతనం డిమాండ్ చేసే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. దేశంలో 80 శాతం మంది ఈ ఉపాధి హామీపై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రపన్నుతోందని సీఎం రేవంత్ ఆరోపించారు. పథకం పేరు మార్పు వెనుక ప్రధాని మోదీ కుట్ర ఉందని ఆయన ఆరోపించారు. ఎస్ఐఆర్ వెనుక పెద్ద కుట్ర ఉందని.. వీబీ జీ రామ్ జీ (వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్) చట్టాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేశామన్నారు. ఉపాధి హామీని రద్దు చేస్తే మళ్లీ వలసలు ప్రారంభ మవుతాయని హెచ్చరించారు. కార్పొరేట్ కంపెనీలకు లాభం చేకూర్చేందుకు, అదానీ-అంబానీలకు ప్రజలను కూలీలుగా మార్చేందుకు ఉపాధి హామీని రద్దు చేస్తున్నారని విమర్శించారు. వికసిత్ భారత్ కాదు.. సంక్షోభ భారత్‌ను సృష్టిస్తున్నారని మండిపడ్డారు. నల్ల చట్టాల విషయంలో క్షమాపణ చెప్పే వరకు వదల్లేదని.. ఇప్పుడు ఉపాధి హామీ విషయంలోనూ క్షమాపణ చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు. అధికారం ఉందని మోదీ ప్రభుత్వం ఇష్టారీతిన వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ ఆరోపించారు. ఈ సమావేశంలో పార్టీ కార్యకర్తల పాత్రను ముఖ్యమంత్రి రేవంత్ కొనియాడారు. కార్యకర్తల కష్టం, త్యాగాలతోనే అధికారంలో ఉన్నామని.. వచ్చిన పదవులన్నీ కార్యకర్తలు ఇచ్చినవేనని చెప్పారు. అందుకే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ ఎన్నికల్లో 66 శాతంపైగా కాంగ్రెస్ గెలిచిందని, మున్సిపల్ ఎన్నికల్లోనూ గెలవాలని ధీమా వ్యక్తం చేశారు. కష్టపడినవాడు ఎప్పుడూ నష్టపోడని తెలిపారు. కాంగ్రెస్ మంత్రులంతా కష్టపడి పైకొచ్చినవారేనని, పార్టీ అవకాశం ఇస్తే తనతోపాటు ఎవరికైనా గుర్తింపు వస్తుందని పేర్కొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలతో కాంగ్రెస్ సన్నద్ధం

మొదటి తరువాయి



పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌తోపాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు కట్టబెట్టింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగు వేదికగా నిర్వహించే బహిరంగ సభకు పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలను ఆహ్వానించాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం భావిస్తోంది. మండలాల్లో సైతం ఈ సభలను విస్తృతంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఇప్పటికే ఒక మండలం బాధ్యతను తాను తీసుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదంటూ ప్రధాన ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీలు ఆరోపిస్తున్నాయి. అలాగే ఏపీ ప్రభుత్వం అక్రమ నీటి ప్రాజెక్ట్‌లు నిర్మించేందుకు సన్నాహాలు చేస్తోందని.. ఈ వ్యవహారంలో రేవంత్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందంటూ బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలు వరుసగా విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ విమర్శలు తిప్పికొట్టేందుకు ఈ భారీ బహిరంగ సభలు నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. అంతేకాకుండా ఈ సభల వేదిక మీద నుంచి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత.. ఆరు గ్యారంటీలు, రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్, మహాలక్ష్మీ తదితర పథకాలు అమలును వివరించడం ద్వారా ప్రతిపక్ష విమర్శలు తిప్పికొట్ట వచ్చనే లక్ష్యంలో ఈ కీలక నిర్ణయాన్ని ఆ పార్టీ తీసుకుంది. అంతేకాకుండా.. ఆయా జిల్లాల్లోని స్థానిక సమస్యలతోపాటు పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసే దిశగా తమ ప్రభుత్వం ముందుకు వెళుతుందంటూ ఈ సందర్భంగా ప్రజలకు స్పష్టమైన హామీ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. ఇంకోవైపు రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వ తీరును ఎండగడతామంటూ బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. ఇందుకోసం భారీ బహిరంగ సభలు నిర్వహిస్తామంటూ ఆయన ఇప్పటికే మీడియా వేదికగా స్పష్టమైన ప్రకటన చేశారు. అలాంటి వేళ బీఆర్ఎస్ పార్టీ కంటే ముందే భారీ బహిరంగ సభలు నిర్వహించడం ద్వారా ప్రజల్లోకి వెళ్లాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఆ దిశగా ఆ పార్టీ అగ్రనాయకత్వం వడివడిగా అడుగులు వేస్తోంది.

# కృష్ణా జలాలపై పదేపదే రాజకీయాలు

మొదటి తరువాయి




చెప్పొద్దని ఏపీ పునర్విభజన చట్టంలో ఉంది. ఆ చట్టంలో పాలమూరు-రంగారెడ్డికి పేరే లేదు. పోతిరెడ్డిపాడు ద్వారా 4 టీఎంసీల నీటిని ఏపీకి తరలించారు. దీన్ని గతంలో అడ్డుకోలేదు. కాంగ్రెస్, కేసీఆర్ చేసిన మోసాలు చూస్తే నాకు ఆశ్చర్యం వేసిందని బండి సంజయ్ అన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో గోదావరి, కృష్ణా జలాల విషయంలో రెండు రాష్ట్రాల్లో చర్చ జరుగుతుంది.. ప్రజల దృష్టి మరల్చడానికే కాంగ్రెస్, బీఆర్ఎస్ పొలిటికల్ డ్రామా ఆడుతున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ముఖ్యమంత్రి ఇరిగేషన్ విషయంలో అసెంబ్లీ వేదికగా పచ్చి అబద్ధాలు మాట్లాడారన్నారు. మేము నదీజలాలపై కొట్లాడినప్పుడు కాంగ్రెస్ పార్టీ ఫీల్డ్ లో లేదు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి అండగా ఉందన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ తామే ప్రారంభించామని కాంగ్రెస్ అంటోంది.. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పాలమూరు రంగారెడ్డి పేరు ఎందుకు లేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రానికి ఇది మరణశాసనం. వాళ్లే జాతీయ హోదా ఇవ్వలేదు అని లొల్లి చేస్తున్నారన్నారు. రీ ఆర్గనైజ్ యాక్ట్ లో 6 ప్రాజెక్ట్ లు మాత్రమే ఉన్నాయి.. పునర్విభజన చట్టంలో లేని పాలమూరు ప్రాజెక్ట్ కు జాతీయ హోదా ఎలా ఇస్తారు..? అని నిలదీశారు. కృష్ణా జలాల విషయంలో అన్యాయం జరిగిందన్నారు.. పోతిరెడ్డిపాడు విషయంలో ఆ రెండు పార్టీలు నోరు మెదపలేదు. కేసీఆర్ ప్రకటనలకు పరిమితం అయ్యారని బండి సంజయ్ అన్నారు.. కృష్ణా నది మీ జాగీరా? అణు బాంబు అయితా అన్నాడు కేసీఆర్.. అణుబాంబు కాదు తోక పటాక్ కూడా కాలేదు. ఉమాభారతి సమక్షంలో జరిగిన మీటింగ్ లో 299 టిఎంసిలు కృష్ణా నదిలో వాటా చాలు అన్నారు. దానికి కేసీఆర్ వద్ద సమాచారం లేదు.

# రెండు లక్షల ఉద్యోగాల హామీ ఏమయ్యింది


మొదటి తరువాయి




పోయినయని ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి ఇయ్యకుండా నిరుద్యోగులను మోసం చేసిండ్రని ఆరోపించారు. కాంగ్రెస్ మోసాలను ఎండగట్టేందుకు విద్యార్థులు రోడ్లపైకి వస్తున్నారని కేటీఆర్ చెప్పారు. నిన్న దిల్‌సుఖ్‌నగర్‌లో, ఇవాళ అశోక్‌నగర్‌లో విద్యార్థులు ఆందోళన చేస్తున్నారని అన్నారు. జాబ్ నోటిఫికేషన్‌లు ఎక్కడ రాహుల్‌గాంధీ అని ప్రశ్నిస్తున్నారని తెలిపారు. జీహెచ్ఎంసీ ఎన్నికల సెమ్మీ÷నైల్ లాంటివని, ఈ ఎన్నికల్లో చాకుల్లాంటి కుర్రోళ్లను అభ్యర్థులుగా నిలబెడుతామని, గులాబీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు.

# అమెరికా పడవలను ముంచేస్తాం.. జాగ్రత్త!

మొదటి తరువాయి



భావనతో అమెరికా వ్యవహరిస్తున్నదన్నారు. దానిని దీటైన ప్రతీకార చర్యల ద్వారా నిలువరించాలని తెలిపారు. 'టార్పెడోలతో దాడి చేయాలి, అమెరికన్ తీర గస్తీ పడవలను ముంచేయాలి. సాధారణంగా అమెరికా తనకు వేలాది కిలోమీటర్ల దూరంలో గస్తీ కాస్తుంది' అని చెప్పారు. వెనెజువెలాలో స్పెషల్ ఆపరేషన్ తర్వాత అమెరికా తనకు ఎదురులేదనే యూఫోరియాలో ఉందని, దానిని ముక్కు మీద కొడితేనే ఆపగలమని అన్నారు. స్కాట్లాండ్ ఉత్తర దిశలోని అంతర్జాతీయ జలాల్లో రష్యా జెండాతో ఉన్న చమురు ట్యాంకర్ మరినెరా, (బెల్లా 1)ను అమెరికన్ మిలిటరీ దళాలు జప్తు చేసిన కొద్ది గంటల్లో అలెక్సీ ఈ విధంగా స్పందించారు.

# సంక్రాంతి వేళ దొంగతనాల పట్ల అప్రమత్తత

**- సీసీ కెమెరాల ఏర్పాటుతోనే నేర నియంత్రణ: మెట్ పల్లి సీఐ వి. అనిల్ కుమార్**



**అక్షర వేదం/కోరుట్ల జనవరి 8:** పట్టణంలోని కళానగర్ కాలనీలో ఇటీవల జరిగిన దొంగతనం కేసు వి చారణలో భాగంగా మెట్ పల్లి సీఐ వి. అనిల్ కుమార్ మరియు ఎస్ఐ పి. కిరణ్ కుమార్ గురువారం సం ఘటనా స్థలాన్ని సందర్శించారు. క్ష త్రస్థాయిలో క్లూస్ టీమ్ సహాయం తో ఆధారాలను సేకరించిన అనం తరం, కాలనీ ప్రజలతో ప్రత్యేక అవ గాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగ సి. ఐ. కాలనీ వాసులకి కొన్ని జాగ్రత్తలు మరియు ముఖ్య సూచనలు చేయనైనది. విలువైన వస్తువుల భద్రత సంక్రాంతి పండు గకు ఊళ్లకు వెళ్లే వారు ఇంట్లో అధి క మొత్తంలో నగదు, బంగారు మరి యు వెండి ఆభరణాలను ఉంచరా దు. వాటిని బ్యాంకు లాకర్లలో లే దా నమ్మకమైన బంధువుల వద్ద భద్రపరుచుకోవాలి. సీసీ కెమెరాల ప్రాముఖ్యత దొంగతనం జరిగిన త ర్వాత నిందితులను పట్టుకోవడమే కాకుండా, దొంగతనాలకు తావు లే కుండా చేయడంలో సీసీ కెమెరాలు డిజిటల్ కన్ను గా పనిచేస్తాయని సీఐ వివరించారు. కళానగర్ వాసు ల ఆదర్శం పోలీసుల పిలుపు మేర కు కళానగర్ కాలనీవాసులు సం యుక్తంగా 30 సీసీ కెమెరాలు ఏ ర్పాటు చేయడానికి ముందుకు రా వడం పట్ల సీఐ హర్షం వ్యక్తం చేశా రు. వీరిని ఇతర కాలనీవాసులు స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. చివరగా, సంక్రాంతి పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపు కోవాలని, చిన్న చిన్న జాగ్రత్తలు పా టించడం ద్వారా ఆస్తి నష్టాన్ని ని వారించవచ్చని మెట్ పల్లి పోలీ సులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజా అప్రమత్తత మెట్ పల్లి పోలీస్

**పండుగ పూట ఊరికి వెళ్తున్నా రా అయితే ఈ జాగ్రత్తలు పాటించండి:**

**నగదు, నగలను ఇంట్లో ఉంచ కండి.**

-పోలీసులకు ముందస్తు సమాచా రం ఇవ్వండి. మీ కాలనీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోండి.

-అనుమానితులు కనిపిస్తే వెంటనే డయల్ 100కి కాల్ చేయండి.

# మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రిజిస్ట్రేషన్ ఛార్జీలు ఉండవు

**- ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వేంకయ్య**



**అక్షర వేదం/కోరుట్ల జనవరి 8:** మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డి గ్రీ కళాశాలలో అడ్మిషన్ లు తీసు కునే విద్యార్థులకు రిజిస్ట్రేషన్ ఛా ర్జీలు ఉండవని ఆ కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ కే వేంకయ్య ప్రకటించా రు. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూ నియర్ కళాశాలలో గురువారం రో జున బడి - బాట కార్యక్రమం జరి గింది. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఏ. సంజీవ్ అధ్యక్షతన జరిగిన కార్య క్రమంలో మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేం కయ్య మాట్లాడుతూ, దోస్త్ ద్వారా కళాశాలలో అడ్మిషన్ లు జరుగు తాయని,ఆ సమయంలో విద్యార్థు లకు మొదటి దశలో రిజిస్ట్రేషన్ ఛార్జీల పేరుతో సుమారు 200 రూ పాయలను ప్రభుత్వానికి చెల్లించ వలసి ఉంటుందని, రెండవ దశలో మాత్రం సుమారు 400 రూపాయ లు చెల్లించ వలసి ఉంటుందని అ న్నారు. అందువల్ల మొదటి దశలో నే విద్యార్థులు అధిక సంఖ్యలో చే రాలని హితవు పలికారు. ఈ కళా శాలలో చేరిన విద్యార్థులకు ఆ రిజి స్ట్రేషన్ ఛార్జీలను తామే భరిస్తామ ని స్పష్టం చేశారు. పేదవిద్యార్థులకు ఉచిత విద్యను అందించడమే ప్ర భుత్వ ధ్యేయమని కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ కే.వేంకయ్య ప్రకటించా రు. అనంతరం కళాశాల వైస్ ప్రిన్సి పాల్ తొంటి దేవన్న మాట్లాడుతూ, విద్యార్థులకు జ్ఞానాన్ని అందించి, పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తామని అ న్నారు. అనంతరం కళాశాల అకా డమిక్ కో - ఆర్డినేటర్ బిల్ల రాజేంద ర్, కళాశాల కామర్స్ హెచ్. ఓ .డి. ఏ.మనోజ్ కుమార్ తో పాటు లెక్చ రర్లు అంజయ్య, శ్రీకాంత్ తదితరు లు ప్రసంగించారు. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్లు మధు, సంతోష్, రికార్డు అసిస్టెంట్ శ్రీనివాస్, విద్యార్థినీ వి ద్యార్థులు తదితరులు పాల్గొన్నా రు. అనంతరం మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కరపత్రాన్ని బోధన, బోధనేతర సిబ్బంది ఆవిష్కరించా రు.

# జైపూర్ లో సీఎం కప్ టార్చ్ ర్యాలి



**అక్షర వేదం, జైపూర్, జనవరి 08** రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధి, యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసే లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ ఉ 2026 కార్యక్రమం జైపూర్ మండలము నందు ఘనంగా ప్రారంభమైనది. ఇట్టి సందర్భముగా మండల అధికారులందరూ విద్యార్థులతో కలిసి టార్చ్ ర్యాలి నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల యువతకు సమాన అవకాశాలు కల్పించి, క్రీడల ద్వారా ఆరోగ్యవంతమైన, క్రమశిక్షణ కలిగిన సమాజాన్ని నిర్మించడం ప్రధాన ఉద్దేశ్యం. సీఎం కప్ ఉ 2026 పోటీలలో వివిధ క్రీడాంశాలలో ప్రతిభ చూపిన క్రీడాకారులను గుర్తించి, వారికి తగిన ప్రోత్సాహకాలు, శిక్షణ అవకాశాలు కల్పించబడతాయి. ఈ నెల 17 వ తేదీ నుంచి 22 వరకు గ్రామ స్థాయిలో, 28 నుంచి 31 వ తేదీ వరకు మండల స్థాయి, ఫిబ్రవరి 3 నుంచి 7 తేదీ వరకు నియోజకవర్గ స్థాయిలో, ఫిబ్రవరి 10 నుంచి 14 వరకు జిల్లా స్థాయిలో, ఫిబ్రవరి 19 నుంచి 26 వ తేదీ వరకు రాష్ట్ర స్థాయిలో పోటీలు జరగనున్నాయి. ఈ కార్యక్రమం యువతకు క్రీడలపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు, రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి పోటీలకు మార్గదర్శకంగా నిలుస్తుంది. అందువల్ల ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సంబంధిత అధికారులు, స్థానిక సంస్థలు, గ్రామ పంచాయతీలు, పంచాయతీ కార్యదర్శులు, క్రీడా సంఘాలు యువత అందరూ సమన్వయంతో పనిచేసి, ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయవలసిందిగా కోరడమైనది. ఇట్టి ప్రారంభ కార్యక్రమం నందు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. సత్యనారాయణ , తహసిల్దార్ కే. వనజారెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్, మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపు రావు , సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ. శ్రీధర్, మండల విద్యాధికారి శ్రీనివాస్ , ఉన్నత పాఠశాల పిడి గోపాల్ , ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, జైపూర్ గ్రామ సర్పంచ్ కె భాస్కర్ , పంచాయతీ కార్యదర్శులు ఏ సుమన్,బి. ఉదయ్ కుమార్, టి శ్రీనివాస్, డి. రజిత, స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# గంగపుత్ర జాతిపిత సందిరి బాలయ్య వర్ధంతి వేడుకలు



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి/మేడిపల్లి; జనవరి 08** తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర ఏక సంఘం ఆధ్వర్యంలో గురువారం మేడిపల్లిలోని సంఘం కార్యాలయంలో గంగపుత్ర జాతిపిత సందిరి బాలయ్య 58వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సంఘం నాయకులు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు సైదులు, సంఘం సభ్యులతో కలిసి ఇటీవల గ్రామ పంచాయతి ఎన్నికల్లో గెలిచిన ప్రజా ప్రతినిధులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు ఆనంద, సత్యనారాయణ, నరేందర్, సంప పద్మావతి, దర్మేంద్ర, ఆదిలక్ష్మ, శివాణి,ప్రకాశ్ ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ ప్రీమియర్ లీగ్ ఉ 4వ సీజన్ ను ప్రారంభించిన కో రుట్ల ఎమ్మెల్యే సంజయ్

**- నేను మీతో సమా నమేనని మీరు ఆశీర్వదించారు కాబట్టే నేను ఎ మ్మెల్యే అయ్యాను. ఎమ్మెల్యే సంజయ్**



**అక్షర వేదం/కోరుట్ల జనవరి 8:** మల్లాపూర్ మండల కేంద్రంలోని కే వీఏస్ అర్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న మల్లాపూర్ ప్రీమియర్ లీగ్ ఉ 4వ సీజన్ ను ప్రారంభించిన కోరుట్ల ఎ మ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజ య్. ఈ సందర్భంగా సంజయ్ మా ట్లాడుతూ,"నేను మీతో సమా నమే నని మీరు ఆశీర్వదించారు కాబట్టే నేను ఎమ్మెల్యే అయ్యాను" అని పే ర్కొన్నారు. అందరూ కుల, మత, రాజకీయ భేదాలు పక్కనపెట్టి కలి సి మెలిసి ఉండాలని, ఐక్యత తో ముందుకు సాగాలని పిలుపు ని చ్చారు. క్రికెట్ కేవలం ఆట మాత్ర మే కాదు, క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి, ఆరోగ్యానికి మార్గం అని వివరిం చారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడలపై దృష్టి పె ట్టాలని సూచించారు. ఈ సందర్భం గా ఆటగాళ్లతో కలిసి కొద్దిసేపు క్రికె ట్ ఆడి వారిలో మరింత ఉత్సా హాన్ని నింపారు. ప్రతి జట్టు స్పో ర్ట్స్ మన్ స్పిరిట్‌తో ఆడాలని, గెలుపో టములను సమానంగా స్వీకరించా లని ఆకాంక్షంచారు. అలాగే,"నేను ప్రతిపక్షంలో ఉన్నా మీ కోసం కొట్లా డుతానని ఎమ్మెల్యే కన్నా ముందు నేను ఒక డాక్టర్‌ని అని ప్రజల బాధే నా బాధ" అని తెలిపారు. ఈ టోర్న మెంట్‌ను విజయవంతంగా నిర్వ హిస్తున్న యాజమాన్యానికి, ప్రాంచై జీలకు, క్రీడాకారులకు, నిర్వాహకు లకు మరియు క్రీడాభిమానులంద రికీ హృదయపూర్వక ధన్యవాదా లు తెలిపారు. మల్లాపూర్ ప్రీమియ ర్ లీగ్ ఘన విజయం సాధించాల ని ఆకాంక్షంచారు.'

## మేడిపల్లి(పడమర) ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన డిస్టిక్ లెవెల్ ఇన్స్పెక్షన్ ప్యానల్ టీం



**అక్షర వేదం/కోరుట్ల జనవరి 8:** జడ్పిహెచ్ఎస్ మేడిపల్లి (పడ మర) పాఠశాలను బి.రాజేందర్ పి.జి.హెచ్ఎం ఆధ్వర్యంలో ఒక్కో సబ్జెక్టు ఎక్స్పర్ట్స్ తో పాఠశాలను సందర్శించడం జరిగింది. పాఠశాల ప్రార్థన సమయానికి చేరుకొని, ఒ క్కో పీరియడ్లో ఏ సబ్జెక్టు టీచర్ ఏ తర గతి కి పాఠం చెబుతున్నాడో ఆ సబ్జెక్టు టీచర్ అందులోకి వెళ్లి పాఠం విని వి ద్యార్థులను కూడా చది వించడం, రా సిన నోటు పుస్తకాల ను కూడా చెక్ చే యడం జరిగింది. తర్వాత ప్రత్యేక స మావేశం ఏర్పాటు చేసి నోడల్ అధికారి, వచ్చిన సబ్జెక్టు ఎక్స్పర్ట్స్ వారు పరిశీలన అంశాలను వివరించడం జరిగింది. పా ఠశాల ఉపాధ్యాయులు, ప్రధాన ఉపా ధ్యాయులను, మరియు విద్యార్థులకు మంచి సూచనలు సల హాలు ఇవ్వడం జరిగింది. ము ఖ్యంగా పదవ తరగతిలో వెనుకబ డిన విద్యార్థులను ముందుకు తీ సుకు వెళ్లడానికి ప్రత్యేక చర్యలు తీ సుకోవాలని సూచించారు. అలాగే ఆరు నుండి 9 తరగతుల్లో వెనుక బడిన వి ద్యార్థులకు ప్రత్యేక తరగ తులు తీసు కొని వారిని ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు .మొత్తానికి పాఠశాల చక్క ని వాతా వరణం లో కొనసాగుతుందని టీం మొత్తం సంతృప్తిని వెలుబుచ్చారు. ఈ టీంలో బి.రాజేందర్ తో తెలుగు మ నోహర చారి,హిందీ జి.రాజేంద్ర ప్రసాద్, ఆంగ్లమ్ పి. ధ ర్మదీప్,గణితం ఆజాద్ అ క్బర్, ఫిజి క్స్ అబ్దుల్ భారీ,జీవశాస్త్రం బి. గంగాధర్, సాంఘిక మ్యాన శ్రీనివాస్ పా ల్గొన్నారు. మరియు పాఠశాల ప్ర ధాన ఉ పాధ్యాయురాలు సిహెచ్ నాగమణి,ఉ పాధ్యాయులు శ్రీదే వి,పద్మలత, నాగన్న, జ్యోతి, భీ మన్న,లక్ష్మ, సొప్పరి శ్రీనివా సులు పాల్గొన్నారు.

## రాయికల్ మండల దూప దీప నైవేద్య అర్చక అధ్యక్షనీగా ఏకగ్రీవంగా ఎన్నికైన వెంకటకృష్ణ





**అక్షర వేదం/రాయికల్ జనవరి 08:** రాయికల్ మండలం భూపతిపూర్‌లోని లక్ష్మ నరసింహ స్వామి దేవాలయంలో దూపదీప నైవేద్య అర్చక సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి జగిత్యాల జిల్లా అధ్యక్షులు నాగరాజు మహీంద్రా చారి, ప్రధాన కార్యదర్శి అల్వాలా ఆత్మరాం, సహాయ కార్యదర్శి దేశ్ ముఖ్ ఫణిందర్ శర్మ, ప్రచార కార్యదర్శి బ్రహ్మాన గారి శంకర్ శర్మ హాజరయ్యారు. సమావేశంలో కాకుస్తం వెంకట కృష్ణను రాయికల్ మండల అధ్యక్షనిగా ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు నాయకులు ప్రకటించారు. కార్యక్రమంలో అర్చకులు తిరునహరి శేఖర్, జక్కాపురం శ్రీనివాస్, గట్టు శ్రీనివాస్,కోటగిరి శ్రీనివాస్,తిరుణగరి శ్రీకాంత్, సాయికుమార్, ప్రదీప్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కలపై చర్యలు తీసుకోవాలి



**అక్షర వేదం /రాయికల్ జనవరి 08:** రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో భూషణ వేణి శ్రీనివాస్ యాదవ్ యొక్క గొర్రె పిల్లలపై వీధి కుక్కలు దాడి చేయగా 15 గొర్రె పిల్లలు మరణించాయి. సుమారు లక్ష యాభైవేల రూపాయల నష్టం వాటిలిందని బాధితుడు పేర్కొన్నాడు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరాడు. వీధి కుక్కల వల్ల ఎంతో మందికి నష్టం కలుగుతుందని ఈ కుక్కల బెడద నివారించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు పేర్కొంటున్నారు.

## ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి...




**సర్పంచ్ నీల కవిత మురళి**

బచ్చన్నపేట జనవరి 08(అక్షరవేదం)

గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల బలోపేతమే లక్ష్యంగా కొడవటూరు నూతన పాలకవర్గం అడుగులు వేస్తోంది.విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడంతో పాటు,ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచేందుకు తమ వంతు కృషి చేస్తామని కొడవటూరు గ్రామ సర్పంచ్ నీల కవిత మురళి స్పష్టం చేశారు.బచ్చన్నపేట మండలంలోని కొడవటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సర్పంచ్,ఉప సర్పంచ్ గంగం దయాకర్ రెడ్డి,వార్డు సభ్యులు గురువారం సందర్శించారు.పదవ తరగతి విద్యార్థుల్లో భాషా నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు రూపొందించిన 'లాంగ్వేజ్ అభ్యసన దీపికలను' ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు.పాఠశాలలోని విద్యా ప్రమాణాలు,తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులపై ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందంతో ప్రజా ప్రతినిధులు సుదీర్ఘంగా చర్చించారు.వచ్చే విద్యా సంవత్సరం 'బడిబాట' కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేలా ప్రత్యేక కార్యాచరణ చేపడతామని సర్పంచ్ తెలిపారు.నూతనంగా ఎన్నికైన సర్పంచ్ నీల కవిత మురళి, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులను స్వరూప, శివకుమార్, మాధవి, రమ్య, బాల సిద్ధులు, నాగరాజు, రవికుమార్, మానస, రమేష్) పాఠశాల సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నరసింహ స్వామి,పాఠశాల కమిటీ సభ్యురాలు అంజమ్మ,ఉపాధ్యాయులు యాదగిరి,కిషన్,మహ్మద్ అంకుషావలీ,రఘుమూర్తి, ప్రభాకర్,సిద్ధులు,తార, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మేడిపల్లిలో శ్రీ చైతన్య స్కూల్ ఫుడ్ ఫెస్టివల్

**- పాల్గొన్న తుంగతుర్తి రవి**





**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి/మేడిపల్లి; జనవరి 08,** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్10 పరిధిలో డివిజన్ మేడిపల్లి లోని పర్వతాపూర్ ప్రాంతంలో గురువారం నాడు శ్రీ చైతన్య గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ, ఇలాంటి ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడమే కాకుండా, పోషకాహారంపై అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. చిన్న వయస్సులోనే ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కలిగితే భవిష్యత్తులో ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించవచ్చని అన్నారు.విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల ఆహార పదార్థాలు, వారి ఆలోచనా విధానం ప్రశంసనీయమని పేర్కొంటూ, ఇటువంటి వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తున్న శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో ముదిగొండ రమేష్, యాసారం నాగేష్, కపిల్, శ్రీ చైతన్య గ్రూప్ అఫ్ స్కూల్స్ పర్వతపూర్ బ్రాంచ్ మేనేజింగ్ డైరెక్టర్ వా.రమేష్ బాబు, నారపల్లి బ్రాంచ్ ప్రిన్సిపాల్ వెంకటేష్ యాదవ్, అకాడమిక్ ఇంచార్జి విశాల్, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు దండిగా యూరియా
# క్యూలైన్లకు చెక్ పెట్టిన యాప్

**- బచ్చన్నపేటలో క్షత్రస్థాయిలో పరిశీలన చేసిన కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**





**బచ్చన్నపేట జనవరి 08(అక్షరవేదం)** జనగామ జిల్లాలో యూరియా కొరత లేదని రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ స్పష్టం చేశారు గురువారం బచ్చన్నపేట మండలంలో లోని హాకా గోపాల్ నగర్, పీఏసీఎస్ బచ్చన్నపేట, ఎంజీసీ బచ్చన్నపేట కేంద్రాలను సందర్శించి అక్కడి నిల్వలు, అమ్మకాలు,బుకింగ్ విధానం, రైతులకు అందుతున్న సేవలపై సమగ్రంగా సమీక్షించారు.గురువారం నాటికి అందుబాటులో ఉన్న ప్రారంభ యూరియా నిల్వలను అధికారులు కలెక్టర్ కి వివరించారు. పీఏసీఎస్ బచ్చన్నపేటలో 1067 బ్యాగులు,ఎంజీసీ బచ్చన్నపేటలో 333 బ్యాగులు,హాకా గోపాల్ నగర్‌లో 444 బ్యాగులు నిల్వలుగా ఉన్నాయని తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్.మూడు కేంద్రాలలో ఉన్న రైతులను యూరియా బుకింగ్ యాప్ అమలుపై అభిప్రాయాలను తెలుసుకోగా.యాప్ ద్వారా ముందుగానే బుకింగ్ చేసుకోవడం వల్ల వరుసలో నిలబడాల్సిన అవసరం లేకుండా,సమయం వృథ కాకుండా సులభంగా యూరియా పొందగలుగుతున్నామని రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు.యాప్ అమలుతో పారదర్శకత పెరిగిందని, అనవసరమైన గందరగోళం తగ్గిందని రైతులు తెలిపారు.అలాగే రైతులు పండిస్తున్న పంటల గురించి కలెక్టర్ అడగగా.కోతుల బెడద కారణంగా వేరుశనగ, చిరుధాన్యాలు వంటి ఇతర పంటలను సాగు చేయలేకపోతున్నామని, ప్రధానంగా వరి పంటనే సాగు చేస్తున్నామని ఎక్కువ మంది రైతులు తెలిపారు. ఈ సమస్యపై సంబంధిత శాఖల అధికారులను సమన్వయం చేసి అవసరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ రైతులకు భరోసా ఇచ్చారు.జనగామ జిల్లాలో యూరియా నిల్వల పరిస్థితిపై కలెక్టర్ కి వ్యవసాయ అధికారులు విపులంగా వివరించారు. ప్రస్తుతం జిల్లాలో రోజుకు సగటున సుమారు 7500 బ్యాగుల యూరియా అమ్మకాలు. జరుగుతున్నాయని, యూరియా బుకింగ్ యాప్‌కు రైతుల నుంచి విశేష స్పందన లభిస్తున్నదని తెలిపారు.యాప్‌లో నమోదవుతున్న బుకింగ్స్ సంఖ్య రైతుల విశ్వాసానికి నిదర్శనంగా నిలుస్తోందని పేర్కొన్నారు.కేంద్ర రిజర్వ్ పూల్ (CRP) నుండి జనగామ జిల్లాకు 2000 మెట్రిక్ టన్నుల యూరియా కేటాయింపు జరిగిందని అధికారులు తెలిపారు.ఇందులో భాగంగా మార్క్‌ఫెడ్‌కు 29,333 బ్యాగుల యూరియాకు ఇండెంట్ ఇవ్వగా, ఇప్పటికే 12,888 బ్యాగులు జిల్లాకు చేరాయని తెలిపారు.మిగిలిన 16,445 బ్యాగులు ఒక రోజులో జిల్లాకు చేరనున్నాయని పేర్కొన్నారు.అదనంగా బఫర్ స్టాక్‌లో ఉన్న 15,111 బ్యాగులకు ఈ రోజే ఇండెంట్ ఇవ్వగా,అవి శనివారానికి జిల్లాకు అందుబాటులోకి వస్తాయని వివరించారు.ఇదే సమయంలో ప్రైవేట్, మార్క్‌ఫెడ్ ద్వారా మరిన్ని రేకులు జిల్లాకు రానున్నాయని,అందువల్ల జిల్లాలో యూరియా కొరతకు ఎలాంటి అవకాశం లేదని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.యూరియా పంపిణీ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా కొనసాగాలని,యూరియా బుకింగ్ యాప్ ద్వారా మాత్రమే అమ్మకాలు జరగాలని అధికారులకు ఆదేశించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సమయంలో అవసరమైన పరిమాణంలో యూరియా అందేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. జిల్లాలో తగినంత యూరియా నిల్వలు ఉన్నందున రైతులు ఆందోళన చెందవద్దని కలెక్టర్ భరోసా ఇచ్చారు.ఈ పరిశీలన కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని, వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సమాచార హక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య**





**అక్షర వేదం,మంచిర్యాల, జనవరి 8** సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య అన్నారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రముఖ శిక్షణ సంస్థ డా. ఎంసీఆర్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ తెలంగాణ (ఎం.సి.ఆర్.హెచ్.ఆర్.డి.) "రైట్ టు ఇన్ఫర్మేషన్ చట్టం ఉ 2005 (ఆర్. టి. ఐ. చట్టం)"పై జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత కార్యాలయాల భవన సముదాయంలో వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు నిర్వహించిన 2 రోజుల శిక్షణ కార్యక్రమానికి ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంచిర్యా జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) పి పి. చంద్రయ్య, మాట్లాడుతూ శిక్షణ ద్వారా ఉద్యోగులకు సమాచార హక్కు ( ఆర్.టి.ఐ.) చట్టం ముఖ్య ఉద్దేశాలు, చట్టంలోని ప్రధాన నిబంధనలు, మినహాయింపులు, అప్పీలు విధానం, ప్రజా సమాచార అధికారి (పి.ఐ.ఓ.), సహాయ ప్రజా సమాచార అధికారి (ఎ.పి.ఐ.ఓ.), ఫస్ట్ అప్పీలెట్ అథరిటీ (ఎఫ్.ఎ.ఎ.)ల బాధ్యతలు వంటి అంశాలపై వివరించారు. సమాచార హక్కు చట్టం ఆవిర్భావం, లక్ష్యాలు, పౌరుల హక్కులు, అభ్యర్థన దాఖలు విధానం, రుసుములు, కాలపరిమితులు, సమాచార మినహాయింపులు, వ్యక్తిగత గోప్యత – ప్రజాహిత అంశాలు, ఫస్ట్ అప్పీల్, సెకండ్ అప్పీల్ ప్రక్రియ, ఉత్తమ అమలు పద్ధతులు గురించి శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రజలకు మరింత పారదర్శక, బాధ్యతాయుత పరిపాలన అందించడంలో సమాచార హక్కు చట్టం కీలక సాధనం కావడంతో, ఈ శిక్షణ ద్వారా సమాచార హక్కు చట్టం సమర్థవంతమైన అమలుకు అవసరమైన అవగాహన, నైపుణ్యాలు పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి కార్యాలయంలో ఆర్.టి.ఐ. రిజిస్టర్ పకడ్బందీగా నిర్వహించాలని, తద్వారా సంబంధిత నివేదికలు తయారు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ (శిక్షకుడు) కిషన్, ఎం.సి.ఆర్.హెచ్.ఆర్.డి., ఉద్యోగులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రైతు భరోసా డబ్బులు వేయండి

**- కొండు బానేష్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి**




**అక్షర వేదం,భీమిని, జనవరి 08** మంచిర్యాల జిల్లా భీమిని మండలం లోని వాడాల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏఐకేఎస్) భీమిని మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. రైతు భరోసా డబ్బులు ప్రభుత్వం విడుదల చేయాలని రైతుల ఖాతాల్లో వెంటనే జమ చేయాలని యాసంగి సీజన్ మొదలై 10 రోజులు గడుస్తున్న ప్రభుత్వము రైతులకు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో వెంటనే వేయాలని అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రాష్ట్రంలోని రైతులకు రుణమాఫీ అమలుకు వెంటనే చర్యలు చేపట్టాలని గత ప్రభుత్వం తీరు కాదని తమది రైతు ప్రభుత్వం అని ప్రచార ఆర్భాటం చేసిందే తప్ప ఆచరణలో రైతుల సమస్యల పరిష్కారంలో రైతుల ఆత్మహత్యల నివారణలో ఘోరంగా విఫలమైంది. రైతు రుణమాఫీ అమలు విషయంలో తీవ్ర నిర్లక్ష్యం చేసిందని. విడతల వారీగా అంటూ కాలయాపన చేసినందున వడ్డీలు పెరిగి తడిసి మోపెడు అయ్యాయని ఫలితంగా రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతు బంధు పేరుతో వందలాది ఎకరాలు ఉన్న భూస్వాములకు కొట్లాది రూపాయల ప్రజాధనాన్ని పంపిణీ చేసింది తప్ప నిజమైన రైతుల బాధలు పట్టించు కోకపోవడం వల్ల రైతుల ఆగ్రహానికి టిఆర్ఎస్ ప్రభుత్వం పతనమైపోయిందని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో రైతు రుణమాఫీ చేసి రైతుల ప్రయోజనాలను కాపాడాలని రాష్ట్రం రైతుల సంక్షమానికి వ్యవసాయ అభివృద్ధికి చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కామెర విఠల్ రైతు సంఘం భీమిని మండల అధ్యక్షులు. కొండ సాయికుమార్.నీలా బాయి. లక్ష్మ. సుమిత్ర. ముక్తా. సునీత. స్రవంతి. మధు. నారాయణ. రాజు. లక్ష్మ. తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలపై విద్యార్థుల్లో చైతన్యం రావాలి...

**- అవగాహన సదస్సు ,ర్యాలీ**





**అక్షరవేదం/గోదావరిఖని: జనవరి08**
రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా "అరైవ్ – అలైవ్ కార్యక్రమంలో భాగంగా భవిష్యత్తు లో రోడ్డు ప్రమాద రహిత సమాజం, ప్రమాదాలలో మరణాలు నియంత్రణ లక్ష్యంతో మండల న్యాయసేవాధికార సంస్థ, గోదావరిఖని ట్రాఫిక్ పోలీస్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం గోదావరిఖనిలో విద్యార్థులకు రహదారి భద్రత, న్యాయ పరమైన అంశాలు, ట్రాఫిక్ నియమాలపై అడిషనల్ డిస్ట్రిక్ట్ కోర్ట్ ఆవరణలో అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం కి అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి డాక్టర్ టి. శ్రీనివాసరావు, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ లు ముఖ్య అతిథులు గా హాజరయ్యారు.ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సులో జడ్జి మాట్లాడుతూ....ట్రాఫిక్ నియమాల పాటించడం వల్ల ప్రమాదాలను ఎలా నివారించవచ్చో, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం ప్రాధాన్యత, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల కలిగే ప్రమాదాలు, మైనర్లు వాహనాలు నడపడం వల్ల ఎదురయ్యే న్యాయపరమైన సమస్యలపై విద్యార్థులకు స్పష్టంగా వివరించారు. అలాగే రోడ్డు ప్రమాదాల సందర్భంలో చట్టపరమైన హక్కులు, బాధ్యతలపై న్యాయసేవాధికారులు అవగాహన కల్పించారు. జడ్జి, పోలీస్ అధికారులతో కలిసి జెండా ఊపి అడిషనల్ డిస్ట్రిక్ట్ కోర్ట్ నుండి గాంధీ చౌక్ వరకు విద్యార్థులతో కలిసి రహదారి భద్రతపై నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ద్వారా ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించడం, రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా అవగాహన కార్యక్రమలు నిర్వహించడం జరుగుతుంది తెలిపారు. ఏసీపీ మాట్లాడుతూ..... ఎక్కువ మంది యువకులు యుద్ధాల సమయంలో కన్నా నిత్యం మైనర్, ర్యాష్, త్రిబుల్ రైడ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ఎక్కువ మంది మరణించడం జరుగుతుంది అన్నారు. విద్యార్థి దశ నుండి రోడ్డు భద్రత, ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, మీమీ కుటుంబ సభ్యులు, మిత్రులు, బంధువులు అందరూ పాటించేలా వారికీ అవగాహన కలిపిస్తూ, చైతన్య పరుస్తూ విద్యార్థులు రోడ్డు భద్రతకు రాయబారులుగా మారి సమాజంలో మార్పుకు దోహదపడాలని ఏసీపీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో డా. టి. శ్రీనివాస్ రావు అదనపు జిల్లా, సెషన్స్ న్యాయమూర్తి, గోదావరిఖని, ఐ.సురత్ రాజ్ సింగ్, సెషన్స్ న్యాయమూర్తి, ఎన్. వెంకట సచిన్ రెడ్డి, ప్రధాన న్యాయమూర్తి (ప్రిన్సిపల్ జడ్జి), ధ్రువ వెంకటేష్ద్వితీయ అదనపు న్యాయమూర్తి (2వఅదనపు జడ్జి), ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ హరిశేఖర్, రామరాజు, లాయర్లు, కోర్ట్ సిబ్బంది, ప్రభుత్వ, శ్రీ చైతన్య మహర్షి డిగ్రీ కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చెన్నూర్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు చందుపట్ల పాపిరెడ్డి



**అక్షర వేదం, జైపూర్, జనవరీ 08**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన చందుపట్ల పాపిరెడ్డి చెన్నూరు మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక వెంకటస్వామికి కృతజ్ఞతలు తెలిపారు. చందుపట్ల పాపిరెడ్డికి జైపూర్ మండలంలోని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, కిష్టాపూర్ గ్రామస్తులు అభినందలు తెలిపారు.

# జైపూర్ గురుకుల విద్యార్థి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక



**అక్షర వేదం, జైపూర్, జనవరి 08**
ఈనెల 10 నుంచి 15 వరకు ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు మంచిర్యాల జిల్లా జైపూర్ గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థి జుమిడి రవివర్మ ఎంపికయ్యాడు. వీటివల రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి , ఢిల్లీలోని ప్రీతంపుర లో జరగనున్న జాతీయస్థాయి జూనియర్ బాలుర హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీల్లో ప్రాతినిధ్యం వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ కోల నాగేశ్వరరావు తెలిపారు. నల్గొండలో జరిగిన రాష్ట్రస్థాయి బాలుర హ్యాండ్ బాల్ ఛాంపియన్ పోటీల్లో జట్టుకు ప్రాతినిత్యం వహించి జిల్లా జట్టు గెలుపులో భాగమయ్యారు ఇతను జిల్లాకు గర్వకారణం అని, గాంధార్ల సంతోష్ పీడీ. రత్నం శ్రీనివాస్ పిఈటి తెలిపారు..వీరిని సీనియర్ వైస్ ప్రిన్సిపల్ స్రవంతి జూనియర్ వైస్ ప్రిన్సిపల్ మహిపాల్, ఉపాధ్యాయ బృందం కొనియాడుతూ అభినందించారు.

# పోలీసులు కొట్టినారని మనస్థాపం చెంది రాజ్ కుమార్

**అక్షర వేదం/మంథని,జనవరి 8:**
పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపాలిటీ పరిధిలో గల శ్రీపాద కాలనికి చెందిన పోలీస్ శాఖలోనే హెూమ్ గార్డుగా పని చేస్తున్న శీలం దేవేందర్ ఒక్కగానొక్క కుమారుడైన శీలం రాజ్ కుమార్ 28 అనే మున్నూరు కాపు కులానికి చెందిన యువకుడు 2024 డిసెంబర్ 7వ తేదీన తనపై నమోదైన కేసు నంబర్ 255/2024 లో విచారణ పేరిట జరిపిన ఘటన కారణంగా అవమాన భారంతో డిసెంబర్ 8 2024 రోజున తన ఇంట్లో ఆత్మహత్య యత్నానికి పాల్పడి అప్పటి నుండి మంథని నుండి మెదలుకొని హైదరాబాద్ దాకా పలు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ సెప్టెంబర్ 19,2025 రోజున మంథనిలోని తన ఇంటివద్ద మృతి చెందారు.కాగా ఎంతో భవిష్యత్ ఉండి పాతిక ఏండ్లకే ఇంకా 50 ఏండ్లు బతికే యువకుడు,దాదాపు తొమ్మిది నెలల పాటు మంచానికి పరిమితం అయి బతికి ఉన్న జీవచ్ఛవం లాగా జీవించి,చివరకు మృతి చెందిన



విషయంలో జరిగిన విషాద సంఘటనకు కారణం అయి, మానవ హక్కులకు భంగం కలిగించి, జీవించే హక్కును కాల రాసిన మంథని ఎస్ఐ దేగల రమేష్ తండ్రి కొమురయ్య 5133 పై విచారణ జరిపి చట్టరీత్యా చర్యలు తీసుకొని భాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ భాధిత కుటుంబం ఇచ్చిన అన్ని రకాల ఆధారాలతో ప్రజా ప్రయోజనార్థం మేరకు తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ లో ఫిర్యాదు చేయగా మొదటగా డిసెంబర్ 4న వాయిదా పడగా ఎస్ఐ కౌంటర్ చేసి,వ్యక్తిగత ఆరోపణలు చేయగా కేసును జనవరి 8కి వాయిదా వేశారు.ఈమేరకు ఈరోజు మేము వేసిన రిప్లై పై విచారణ జరిపిన మానవ హక్కుల కమిషన్ చైర్మన్,హైకోర్టు మాజీ న్యాయమూర్తి,జస్టిస్ షమీమ్ అక్తర్ సంఘటన జరిగిన తీరుపై రామగుండం సిపి ఇచ్చిన నివేదిక ను దాఖలు చేయమని మంథని ఎస్. ఐ. దేగల రమేష్ కు ఆదేశాలు ఇస్తూ కేసును మార్చి 5కు వాయిదా వేశారు.కాగా పిటిషనర్ తరపున హైకోర్టు న్యాయవాది పొన్నం రవీందర్ తో పాటు ఇతర న్యాయవాదులు హాజరైనారు. మీ ఇనుముల సత్యనారాయణ హైకోర్టు న్యాయవాది,సామాజిక కార్యకర్త,లాయర్స్ ఇండియా ఆర్గనైజేషన్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్,మాజీ ఉపసర్పంచ

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

**ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్.**

**కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్.**



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి/మేడిపల్లి; బోడుప్పల్,జనవరి 08,**
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్10 బోడుప్పల్ డివిజన్,పరిధిలోని అంబేద్కర్ నగర్ లో నిర్మితమైన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ పూజా కార్యక్రమంలో బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, కలిసి ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అజయ్ యాదవ్,కిషోర్ గౌడ్ మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పేద కుటుంబాలకు స్వంత గృహ సాకారం చేస్తూ ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తుంది. ఈ పథకం ద్వారా లక్షలాది కుటుంబాలకు లబ్ధి చేకూరింది అని తెలిపారు.లబ్ధిదారులు మాట్లాడుతూ రూ. 5 లక్షల ఆర్థిక సాయంతో తమకు సొంత ఇల్లు కలగజేసినందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జీ వజ్రేష్ యాదవ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్ రాసాల వెంకటేష్, నత్తి మైసయ్య, స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబానికి ప్రాణహాని ఉందని బాధితుడు రాజ్ కుమార్ ఆవేదన

**అక్షర వేదం/గోదావరిఖని జనవరి 8:**



విటల్ నగర్ గోదావరిఖని ప్రాంతానికి చెందిన సుఖాసి రాజ్ కుమార్ కి 10/11/ 2021 రోజున సొటాల శ్వేత అనే అమ్మాయితో వివాహం జరిగింది.ఈ నేపథ్యంలో పెళ్లయిన కొద్ది రోజులకి తన భార్య అసలు విషయం బయట పడింది.తన భార్య శ్వేతకి ఇదివరకే ప్రేమలో ఉన్న తన మాజీ ప్రియుడైనటువంటి శ్రీరాముల సందీప్ కుమార్ తో ప్రేమా వ్యవహారం కొనసాగిస్తుందని తెలిసి తీవ్ర ఆవేదన గురయ్యానని తన బాధ వ్యక్తం చేశాడు.తన నుంచి విడిపోయిన భార్య శ్వేత మాజీ ప్రియుడితో కలిసి భర్త రాజ్ కుమార్ తో పాటు, తన కుటుంబ సభ్యుల పై కూడా అక్రమ కేసులు పెట్టి పదిహేను లక్షల రూపాయలు భరణం తిరిగి ఇవ్వాలని నా కుటుంబాన్ని మానసికంగా ఇబ్బంది గురి చేసిందని చెప్పుకొచ్చాడు.ఇంకా ఒక రోజున 10/11/2025 రాత్రి 02:30 నిమిషాలకు తన ఉంటున్న ఇంటిపై ఆూ 24 ఆూ౦ 4642 నంబర్ గల ద్విచక్ర వాహనం పై వచ్చి అత్యంత పాశవికంగా,బీర్ సీసాలతో దాడి కూడా చేయించారని మీడియాతో రాజ్ కుమార్ చెప్పుకోవడం జరిగింది.ఇవన్నీ చూస్తూ విసుగు చెందిన రాజ్ కుమార్ పోలీసులను ఆశ్రయించి కేసు పెట్టడం జరిగింది.పోలీసులు సానుకూలంగా స్పందించి కేసు దర్యాప్తు చేపట్టారు. నాలాగా ఇంకెవరు మోసపోవద్దని నాకు నా కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు పోలీసు,మీడియా నాకు సపోర్ట్ గా నిలవాలని మీడియా పూర్వకంగా సుఖాసి రాజ్ కుమార్ అన్నాడు. పోలీసు వారు కూడానా భార్య ఆమె ప్రియుడు నుండి నాకు నా కుటుంబానికి తగిన రక్షణ కల్పించాలని కోరడం జరిగింది..

# రంగవల్లులతో వెల్లివిరిసిన కలెక్టరేట్

**అక్షరవేదం/గోదావరిఖని: జనవరి 08**



సంక్రాంతి సంబరాలలో భాగంగా గురువారం పెద్దపల్లి టిఎన్జీఓ సంఘం ఆధ్వర్యంలో పెద్దపల్లి ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ కాంప్లెక్స్ (కలెక్టరేట్) లో డిపార్ట్మెంట్ ల మధ్య రంగవల్లుల పోటీలు నిర్వహించారు.
మహిళా ఉద్యోగులందరూ ఆసక్తిగా పాల్గొని తమ సృజనాత్మకతను, తమ డిపార్ట్మెంట్ కి చెందినప్రత్యేకతను జోడించి అద్భుతంగా రంగవల్లులను తీర్చిదిద్దారు. ఈ పోటీలలో ప్రథమ నగదు బహుమతిని ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ గెలుచుకోగా, ద్వితీయ నగదు బహుమతిని సివిల్ సప్లయిస్ డిపార్ట్మెంట్ గెలుచుకుంది, తృతీయ నగదు బహుమతిని డిఆర్ డీ ఏ డిపార్ట్మెంట్ గెలుచుకున్నారు. ఈ బహుమతులను జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష చేతుల మీదుగా విజేతలకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా టీఎన్జీఓ అధ్యక్షులు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల జేఏసీ చైర్మన్ బొంకూరి శంకర్ మాట్లాడుతూ... పెద్దపల్లి జిల్లాలో ప్రతి పండుగను ఇలా జరుపుకుంటూ మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ఉద్యోగులు తమ వంతు బాధ్యతగా కృషి చేస్తున్నారని, ఒక్క పిలుపుతో ఉద్యోగులు ఇలా కలిసిరావడం సంతోషకరంగా ఉందని, ఈ స్ఫూర్తిని తన నాయకత్వానికి మరింత బాధ్యత పెంచుతుందని వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బండి ప్రకాష్, పిఏఓ ప్రభాకర్, డీఈఓ శారద, జిల్లా సహా అధ్యక్షులు అనిత, కోశాధికారి ఆడెపు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు అయిరెడ్డి సందీప్ రెడ్డి, కార్యదర్శి శ్రీ ప్రవీణ్, స్వప్న, శ్రీధర్, విష్ణు, రవి, శ్రీనివాస్, శిల్ప, సౌమ్య, సరిత, సంగీత, శిరీష, నిరోషా, నిత్య, రమాదేవి, శ్రీవాణి, వాసవి, శ్రీలత, అన్విత, ఉమ, శ్రీనివాస్, రాజేష్, రజీ, ప్రమోద్, తిరుపతి, సాధిక్, అఖిల్, నిఖిల్, టీఎన్జీఓ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# సాయిబాబా ఆలయంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం



**అక్షర వేదం/మంథని,జనవరి 8:**
మంథని పట్టణంలోని షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పుష్య మాసం గురువారం రోజున ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు.పనకంటి మురళీ దంపతులు అన్నదానం ఏర్పాటు చేశారని ఇప్పటి నుండి ప్రతి రెండో గురువారం రోజున ఈ కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ అధ్యక్షురాలు మహావాది జలజ సత్యనారాయణ తెలిపారు..

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే

**- మెడికల్ ఆఫీసర్ డా ఎన్ సందీప్**



**అక్షర వేదం/మహాముత్తారం, జనవరి 8:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహా ముత్తారం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాడే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రోగ్రామింగ్ అధికారులు హాజరై అన్ని నేషనల్ ప్రోగ్రాముల పై రివ్యూ నిర్వహించారు. డెలివరీస్, ఎన్ సి డి ,ఏ ఎన్ సి లు, లెప్రసీ, టీబి తో పాటు అస్పిరేషన్ బ్లాక్ లో ఉన్న ఏడు పారామీటర్లపై వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. అదేవిధంగా నాణ్యమైన సేవలు ప్రతి ఒక్కరికి అందించాలని సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామింగ్ అధికారులు డాక్టర్ శ్రీదేవి ,డాక్టరు ఉమాదేవి, డాక్టర్ దేవేందర్, డాక్టర్ ప్రమోద్ కుమార్, డాక్టర్ సందీప్, డిపిఓ చిరంజీవి ,డిడిఎం మధుబాబు, జిల్లా ఎబిడాలమిస్ భాష నాయక్ , ఎం ఎల్ హెచ్ పి డాక్టర్లు, సూపర్వైజర్లు ,ఆశా వర్కర్లు ,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ లో ఉన్న సమస్యలు సత్వరమే పరిష్కారం

**- సర్పంచ్ అజ్మీర ధరమ్ సింగ్**



**అక్షర వేదం/మహా ముత్తారం, జనవరి 8:**
మహాముత్తారం మండలం బోర్లగూడెం గ్రామపంచాయతీలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. నూతనంగా ఎన్నికైన సర్పంచ్,ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, హాజరై గ్రామ పంచాయతీ లో గల అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వివిధ సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. సభను ఉద్దేశించి సర్పంచ్ అజ్మీర దరంసింగ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో ఉన్న సమస్యలను సత్వరమే పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.ప్రజల సహకారంతో బోర్లగూడెం లో వార సంతను ప్రారంభించామని, డ్రైనేజీ సమస్యను కూడా పరిష్కారం చూపిస్తామని అన్నారు. ఈ సభలో కార్యదర్శి శిరిస,నాబార్డ్ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ శేరి వీరన్న, ఉపసర్పంచ్ రెడ్డి, వార్డు సభ్యులు ముకులోత్ శ్రీనివాస్, అజ్మీర పావని, కొడారి రాజేందర్, ఆసంపల్లి శైలజ, ఎనుముల అరుణశ్రీ, ఆశోదుల శారద, భీముని అశోక్, కోట రాజయ్య, పెద్ది సమ్మక్క తో పాటు ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు, ప్రజలు రైతులు పాల్గొన్నారు.

## కరాటేతో బాలికల్లో ఆత్మవిశ్వాసం

**- మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఇల్లెందు ప్రభాకర్**



**జగిత్యాల,అక్షర వేదం**
బాలికల్లో శారీరక దృఢత్వంతో పాటు ఆత్మస్థైర్యం పెంపొందించేందుకు కరాటే ఎంతో దోహదపడుతుందని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఇల్లెందు ప్రభాకర్, కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రత్యేక అధికారిణి రజిత అన్నారు. సమగ్ర శిక్ష అభియాన్‌లో భాగంగా ప్రభుత్వం “రాణి లక్ష్మిబాయి శిక్షణ” కార్యక్రమం పేరుతో ప్రభుత్వ పాఠశాలల్లో కరాటే శిక్షణను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ పాఠశాలల్లో విద్యార్థినీలకు కరాటే శిక్షణ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. కరాటే మాస్టర్ పసునూరి అవినాష్ ఆయా పాఠశాలల విద్యార్థినీలకు శిక్షణ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికలు స్వీయ రక్షణలో నైపుణ్యం సాధించడంతో పాటు మానసిక ధైర్యం పెంచుకునేందుకు కరాటే ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థినీలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఇన్‌చార్జ్ స్వర్ణలత, కస్తూర్బా గాంధీ పీటీ సరితతో పాటు ఆయా పాఠశాలల విద్యార్థినీలు పాల్గొన్నారు.

# నేను ఎలాంటి తప్పు చేయలేదు..

**- బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్..**



**ఆర్మూర్,జనవరి 08 అక్షర వేదం**
మోర్తాడ్ మండల కేంద్రంలో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..గత రెండు రోజులుగా తనపై జీఎస్టి విచారణ సందర్భంగా తనకు అండగా నిలిచిన బాల్కొండ నియోజకవర్గం ప్రజానీకానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. కొంతమంది జీఎస్టీ అధికారులు అత్యుత్సాహం వల్లే తన సంస్థ పై విచారణ జరిగిందని తెలంగాణ రాష్ట్రంలో 12 శాతం మిగతా రాష్ట్రాలలో ఐదు శాతం జీఎస్టీని బస్సుల మీద యధావిధిగా కట్టేవారమని కానీ మొత్తం మీద 12 శాతం జీఎస్టీ కట్టాలని ఒత్తిడి చేశారని దానివల్ల 28 కోట్లు అదనంగా జీఎస్టి కట్టాలని తనపై తన సంస్థ పై విచారణ చేపట్టారని విచారణ సందర్భంగా తనను అరెస్టు చేయాలని చూసారని కోర్టుకు వెళ్లేసరికి ఒక వ్యక్తిని కావాలని ఇబ్బంది పెడుతున్నారని కోర్టు గ్రహించి తనను అరెస్టు చేయవద్దని జడ్జిమెంట్ ఇచ్చిందని అన్నారు. ఆరెంజ్ ట్రావెల్స్ సంస్థ నిష్పక్షపాతంగా నిజాయితీగా ప్రభుత్వానికి కట్టాల్సిన పనులన్నీ కడుతుందని ఇది కేవలం వ్యక్తిగతంగా ఇబ్బంది పెట్టేందుకు మాత్రమే విచారణ జరిగిందని ఆయన అన్నారు. విచారణ సందర్భంగా టీ న్యూస్,నమస్తే తెలంగాణ పత్రికలు తనను ఎక్కడికి తీసుకెళ్తే అక్కడికి వచ్చి విషయాన్ని రాజకీయం చేయాలని చూశాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీని నన్ను వ్యక్తిగతంగా బదనం చేయాలని చూశారని కానీ అది సాధ్యపడలేదని కోర్టు తీర్పు తర్వాత వెంటపడ్డ టీవీ ఛానళ్లు ఒక్కటి కూడా కనిపించకుండా మాయమయ్యాయని అన్నారు. కావాలని మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి గతంలోని తన పరిచయాలను వాడుకొని వారి టీవీ ఛానల్లలో బీఆర్ఎస్ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయించారని కోర్టు తీర్పే వారందరికీ చెంపపెట్టు అయిందని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో ఇసుకను తక్కువ ధరకు అందిస్తే వారి కళ్ళు మండుతున్నాయని వారి హయాంలో 6 వేలకు తక్కువ ధరకు ఇసుక ఏనాడు లేదని ఇప్పుడు 3000 లోపు వస్తే వారు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు.తక్కువ ధరకు ఇసుకను అందిస్తే ఇసుక మాఫియా అని అంటున్నారని ప్రశాంత్ రెడ్డికి దమ్ముంటే చర్చకు రావాలని అన్నారు.బట్టాపూర్ లో క్రషర్ ద్వారా పదివేల క్యూబిక్ మీటర్లకు అనుమతులు తీసుకొని ఐదు లక్షల క్యూబిక్ మీటర్లు తవ్వి ప్రభుత్వానికి చుట్టుపక్కల రైతాంగానికి తీవ్ర అన్యాయం చేసిన చరిత్ర ప్రశాంత్ రెడ్డిది అని ఇలా అదనంగా క్యూబిక్ మీటర్లు తవ్వి ప్రభుత్వానికి 112 కోట్ల రూపాయలు బకాయి ఉన్నాడని అలాగే కరెంటు బిల్లుల ద్వారా 52 లక్షలు ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉందని ఆయన తెలిపారు. మేం అధికారంలో ఉన్నప్పటికీ ఏనాడు కక్షపూరితంగా వ్యవహరించలేదని మేము వీటిపై విచారణ జరపాలని ఎవరి మీద ఒత్తిడి తేలేదని ప్రశాంత్ రెడ్డి ధర్మ సూత్రాలు చెబుతూ దొమ్మరి వేషాలు వేస్తున్నాడని అన్నారు.సంక్రాంతి లోపు ఏ తారీకునైనా తీసుకొని ముఖాముఖి చర్చా వేదిక పెట్టాలని సమయం తేదీ తెలపాలని ఎవరు అవినీతిపరుడు ఎవరు బకాసురుడు తేల్చుకుందామని ఒకవేళ చర్చకు రాకుంటే బట్టాపూర్ దొంగగా ప్రశాంత్ రెడ్డికి బాల్కొండ నియోజకవర్గ ప్రజల తరఫున నామకరణం చేస్తామని అన్నారు.ఇకనైనా ప్రశాంత్ రెడ్డి చిల్లర వేషాలు దొంగ పనులు మానుకోవాలని 120 కోట్లు ఖర్చుపెట్టి గెలిచి ఇంకా ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని ఆ దొంగ పనులు మానుకోవాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు మరియు నిబంధనలు ప్రతి పౌరుడు విధిగా పాటించాలి

**- అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ న్యాయవాది ఎం. రఘు**




**గోపాల్ పేట్ అక్షర వేదం జనవరి (8)**
రోడ్డు భద్రతా నియమాలు మరియు నిబంధనలు ప్రతి పౌరుడు విధిగా పాటించాలని అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ న్యాయవాది ఎం రఘు అన్నారు.వి.రజని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ ఆదేశాల మేరకు గురువారం రోజు గోపాల్ పేట్ మండల కేంద్రంలో జూనియర్ కాలేజీ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు జాతీయ రోడ్డు భద్రత మాసోఉత్సవం మరియు నేషనల్ రోడ్డు సేఫ్టీ మంత్ లో భాగంగా జూనియర్ కాలేజ్ నుండి తెలుగు తల్లి చౌరస్తా వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. మద్యం సేవించి వాహనాలను ఎట్టి పరిస్థితుల్లో వాహనలు నడపరాదని, విద్యార్థులతో మత్తు పదార్థాలకు దూరంగా ఉంటాము అని 18 సంవత్సరాలు దాటిన తరవాత వాహనాలు నడుపుతామని ప్రతిజ్ఞ చేయించారు. ట్రాఫిక్ రూల్స్ మరియు నియమ నిబంధనలను పాటించకపోవడం వలన దేశంలో రోడ్డు ప్రమాదాల వల్ల సుమారు 1,72,000 మంది చనిపోతున్నారు. రోజుకు 470 మంది మరియు ప్రతి గంటకి 20 మంది రోడ్డు ప్రమాదల వల్ల చనిపోతున్నారని, అవగాహన కల్పించడం జరిగింది. మైనర్లకు వాహనాలు ఇచ్చిన వాహన యజమానుల పై కేసులు నమోదు అవుతాయి అని తెలియజేశారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడపకూడదని రోడ్డు నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించినప్పుడు మాత్రమే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని అందుకు మనమందరం రోడ్డు భద్రత ప్రమాణాలతో కూడిన ప్రతిజ్ఞ చేసి సురక్షతమైన ప్రయాణాలు చేయాలి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్ పేట్ ఎస్సై జగన్మోహన్,జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, దేవన్న, లెక్చరర్స్, పారాలిగల్ వాలంటరి బంకల రవీందర్,అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# ఊరి అభివృద్ధి కొరకు ఎన్ని లక్షలైన సరే వెనకాడను

**-తిమ్మాపురం సర్పంచ్**
**-సొంత నిధులతో ఎల్ ఈ డి లైట్లు ఏర్పాటు చేసిన సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి**




**భువనగిరి,రూరల్ జనవరి 8 అక్షర వేదం**
భువనగిరి మండలం బిఎన్ తిమ్మాపురం గ్రామ సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి ఎల్ ఈ డి సోలార్ లైట్లను అందజేశారు.గ్రామంలో నివసిస్తున్న మరియు ఇండ్ల నిర్మాణం చేస్తున్న ప్రజలు రాత్రి వేళల్లో వీధి దీపాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నా మని,ఇండ్లకు సంబంధించిన పనిముట్లు దొంగతనానికి గురవుతున్నాయని సర్పంచ్ దృష్టికి తీసుకురాగా,వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని,తక్షణమే ఎల్ ఈ డి సోలార్ లైట్లను తెప్పించి గ్రామ పంచాయతీ సెక్రెటరీ కి అందజేశారు.అదే విధంగా త్వరలో నూతన గ్రామంలో వీధి దీపాలను స్తంబాలకు ఏర్పాటు చేయాలని గ్రామ పంచాయతీ సిబ్బందిని సర్పంచ్ ఆదేశించారు.అలాగే త్వరలో నూతన గ్రామంలో ఉన్న సెక్టార్ 1కి సంబంధించి రోడ్డు సమస్య ఉన్నందున ఆ భూమిని కోల్పేయే రైతులతో మాట్లాడి ఒప్పించి సెక్టార్ 1కి రోడ్డు సమస్యను పరిష్కరించి, అందులో ప్లాట్లు రానివారికి ప్లాట్లు ఇప్పించడం జరుగు తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి ఉడుత శారదా,ఆంజనేయులు, ఉప సర్పంచ్ పిన్నం శ్రీశైలం,వార్డు సభ్యులు దొంకేన పాండురంగం,జూపల్లి లావణ్య నర్సింహ,ఉడుత మణికంఠ, తోటకురి రమేష్, జిన్న నర్సింహ,పిన్నం హంసమ్మ సత్తయ్య,తోటకురి పాండు,పిన్నం కవిత పాండు, మాజీ సర్పంచ్ అన్నెపు రాములు,మాజీ ఉప సర్పంచ్ ఎడ్ల దర్శన్ రెడ్డి,మోర నర్సి రెడ్డి,మాజీ వార్డు సభ్యులు వళ్ళందస్ పరమేష్,మాజీ కోఆప్షన్ సభ్యులు దొంకేన అశోక్,మాజీ పాలసంగం చైర్మన్ నకిరేకంటి నర్సింహ, మాజీ స్కూల్ చైర్మన్ ఉడిత మహేందర్,హరిబాబు భిక్షపతి,చంద్ర శేఖర్, సత్యానా రాయణ,మైసయ్య, శివనంద్, రాములు,అశోక్ తదితరులు పాల్గొన్నారు.